# ఇరువర్గాల మధ్య ఘర్షణ
## పలువురికి తీవ్రగాయాలు

దొరవారిసత్రం సెప్టంబరు 16 ప్రభాతవార్త

దొరవారిసత్రం మండలంలోని కల్లూరు గ్రామంలో ఉపాదిహామి పథకం పీల్డ్అసిస్టింట్ నియామకం విషయంలో ఒకవర్గంపై మరోవర్గంవారు దాడిచేసుకొన్న సంఘటనలో 5మంది తీవ్రంగా గాయపడ్డారు. పోలీసుల సమాచ్చారం మెరకు వివరాలిలా ఉన్నాయి. కల్లూరు గ్రామానికి చెందిన నాగప్రసాద్, సలీమ్, రహీమ్, మల్లెయ్య, ధనుంజయ్యపై కల్లూరుకండ్రిగ గ్రామానికి చెందిన దార నాగేంధ్ర, సురేంద్ర, హేమంత్, సిసి ంద్రి, ప్రేమ్‌కుమార్, గుంజి మస్తానయ్యలు పాతక క్షలు మనస్సులో పెట్టుకొని దాడిచేసి తీవ్రంగా గాయపరిచారు. విషయం తెలుసుకొన్న ఎస్సై అజయ్‌కుమార్ తనసిబ్బందితో కలిసి కల్లూరుకు చేరుకొని గాయపడిన నాగప్రసాద్, సలీమ్, రహీమ్, మల్లెయ్య, ధనుంజయలను సూళ్ళూరుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అవాంచనీయ సంఘటనలు జరగకుండ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. దొరవారిసత్రం పోలీసులు ఇరువర్గాలపై కేసునమోదుచేసి ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త





# పద్మావతిఅమ్మవారి పవిత్రోత్సవాలు ఆరంభం



తిరుపతి, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త: తిరుచానూరు శ్రీపద్మావతిఅమ్మవారి ఆలయంలో సోమవారం ఉదయం అమ్మవారి పవిత్రోత్స వాలు ఆరంభమయ్యాయి. ఇందులో భాగంగా మొదటిరోజు అమ్మవారికి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్స వర్లను ఆలయం నుండి యాగశాలకు వేంచేపు చేసి ద్వారతోరణ ధ్వజకుంభ ఆవాహనం, చక్రాధి మండల పూజ, చతుస్థానార్చన, అగ్నిప్రతిష్ట, పవిత్రప్రతిష్ట నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మావతిఅమ్మవారి ఆలయ డిప్యూటీ ఈఓగోవింద రాజన్, ఆలయ ఎఈఓ రమేశ్, అర్చకుడు బాబుస్వామి, సూపరింటెండెంట్ శేషగిరి, ఆలయ ఇన్‌స్పెక్టర్లు సుభాష్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా గణనాధుని
# ధ్వజావరోహణం

కాణిపాకం, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:

కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్స వాలలో భాగంగా సోమవారం ధ్వజావరోహణం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈనెల 7 నుండి ఆలయంలో స్వామివారి బ్రహ్మోత్స వాలు జరుగుతున్న విషయం విదితమే. ఇందులో భాగంగా ఈనెల 8న ధ్వజారోహణంతో నవరాత్రి బ్రహ్మోత్స వాలు ప్రారంభమయ్యాయి. ఈఉత్స వాలు సోమవారం జరిగిన ధ్వజావరోహణంతో ముగిసింది. ఈమేరకు నవరాత్రి ఉత్స వాలు దిగ్విజయంగా నిర్వహించేందుకు ముక్కోటి దేవతలను ఆహ్వానిస్తూ ఈనెల 8న ధ్వజారోహణం కార్యక్రమాన్ని నిర్వహించారు. తొమ్మిది రోజులు అనంతరం సోమవారం ధ్వజావరోహణం కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి దేవస్థానం ఉభయదారులుగా వ్యవహరించారు. ఈసందర్భంగా ఉభయదారులచే స్వామివారి మూలవిరాట్‌కు ప్రత్యేక అభిషేకాలను నిర్వహించిన అనంతరం ప్రధాన ఆలయంలోని బంగారు ధ్వజస్దంభంపై ఎగుర వేసిన మూషికపటాన్ని శాస్త్రోక్తంగా పూజల అనంతరం అవతనం గావించారు. ఈసందర్బంగా మూషిక పటానికి పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్, ఆలయ ఈఓ పట్టెం గురుప్రసాద్, ఈఈ వెంకట నారాయణ, ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి, సూపరెండెంట్‌లు శ్రీధర్‌బాబు, కోదండపాణి, టెంపుల్ ఇన్స్ పెక్టర్‌లు విఘ్నేష్, రవి, స్థానిక సర్పంచ్ శాంతిసాగర్‌రెడ్డి, ఎంపీటీసీ సుధీర్, ఆలయ మాజీ ఛైర్మన్ మణినాయుడు, మాజీ సర్పంచ్ మధుసూధన్‌రావులతో పాటు ఆలయ, ఉత్స వ ఉభయదారులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

# దాడులు మాని అభివృద్ధి చేయండి
## -ప్రభుత్వానికి ఎంపి మిధున్‌రెడ్డి సలహా



పుంగనూరు, సెప్టెంబరు 16 ప్రభాతవార్త :

ప్రస్తుత ప్రభుత్వం అధ్వర్యంలో రాష్ట్రంలో దాడులు, అరాచక కార్యక్రమాలు పనిగా పెట్టుకున్నారని, వీటిని మాని అభివృద్దికి బాటలు వేయాలని రాజంపేట ఎంపి మిధున్‌రెడ్డి అనా న్నరు. సోమవారం ఉదయం ఆయన మున్సి పల్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తాము నియోజకవర్గ అభివృద్దిక కట్టుబడ్డామని, ప్రభుత్వానికి చిత్తశుద్ది ఉంటే పుంగనూరును తమ హయాం కంటే అధికంగా అభివృద్దిచేయాలని సవాల్ విసిరారు. ఇప్పటికే అనుమతి లభించిన జర్మన్ పెప్పర్‌మోషన్ ట్రక్కుల కంపెనీకు సహకరించి నిర్మాణాలు సాగేలా చేయాలన్నారు. ముస్లింల మనోభావాలు దెబ్బతీసే ఏబిల్లునైనా అడ్డుకుంటామని, వక్ఫ్‌బోర్డు బిల్లును వ్యతిరేఖిస్తామన్నారు. వాటర్‌గ్రిడ్‌ద్వారా సాగుతాగునీరందించేందుకు టెంటరు పూర్తిచేశామన్నారు. ఇప్పటికే ప్రారంభమైన ఫెరాఅలాయ్ పైపుల కంపెనీ పనులు పుంగనూరులో వేగంగా సాగిస్తున్నామన్నారు. పార్టీ కార యకర్తలతో ఆయన మాట్లాడుతూ పుంగనూరు నియోజకవర్గాన్ని రెండుగా చేసే అవకాశమే లేదన్నారు. అలా పుంగనూరు రెండు నియోజకవర్గాలైతే తాను ఎమ్మెల్యేగా పోటీచేస్తానన్నారు. పారిశ్రామిక కారిడార్‌గా పుంగనూరును వృద్దిచేయాలన్నదే తమ అభిమతమన్నారు. కాగా పార్లమెంటులో వక్ఫ్‌బోర్డు బిల్లును అడ్డుకోవాలని ముస్లిం నేతలు ఆయనకు వినతిపత్రమందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపి ఎన్. రెడ్డెప్ప, ఛైర్మన్ అలీంబాషా, ఎంపిపి అక్కిసాని భాస్కరరెడ్డి, పిఎంకే ఉడా మాజీ ఛైర్మన్ వెంకటరెడ్డియాదవ్, ఫక్రుద్దీన్ షరీఫ్, ఎంఎస్ సలీం తదితరులు

# కన్నుల పండువగా త్రిశూలస్నానం





కాణిపాకం, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:

కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్స వాలో భాగంగా నవరాత్రి ఉత్స వాల చివరిరోజు సోమవారం త్రిశూలస్నానం కన్నుల పండువగా జరిగింది. ఆలయంలో ఈనెల 8 నుండి ప్రారంభమైన స్వామివారి నవరాత్రి ఉత్స వాలు సోమవారం జరిగిన ధ్వజావరోహణం, వడాయత్తు ఉత్స వం, ఏకాంతసేవతో ముగిసింది. నవరా త్రి ఉత్స వాల అంకురార్పణ సందర్భంగా ప్రధాన ఆలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన యాగశాలలో నవదాన్యాలను మొలకపోసి, అష్టోత్తర కలశాలను ఏర్పాటు చేసి ప్రతిరోజూ ఉదయం సాయంత్రం వేళల్లో యాగశాల పూజలు నిర్వహిస్తున్నారు. అదేవిధంగా స్వామివారి ఆయుధమైన త్రిశూలాన్ని స్వామివారు వాహనసేవల్లో ఊరేగే కాణిపాకం పురవీధుల్లో ప్రతిరోజూ ఉదయం ఊరేగిస్తుంటారు. స్వామివారి నవరాత్రి ఉత్స వాలు ముగిసినందున త్రిశూల స్నానం గావించారు. తిరుమల చక్రస్నానం తరహాలో కాణిపాకంలో త్రిశూల స్నానం ఘట్టం జరిగింది. ఈసందర్బంగా ముందుగా యాగశాలలో యాగమూరి కి పూజలు నిర్వహించి పూర్ణాహుతి అనంతరం త్రిశూలాన్ని కాణిపాకం పురవీదుల్లో ఘనంగా ఊరేగించారు. అనంతరం ఆలయం పవిత్ర పుష్కరిణి వద్దకు తీసుకువచ్చి ప్రత్యేకపూజలు నిర్వహించిన అనంతరం పుష్కరిణిలోని నీటిలో త్రిశూలస్నానం గావించారు. ఈసందర్బంగా యాగశాలలోని అష్టోత్తర కలశాలలోని పవిత్రజలంతో త్రిశూలానికి అభిషేకం గావించారు. అలాగే అంకురార్పణ రోజున మొలకపోసిన నవదాన్యాలను పుష్కరిణిలో నిమజ్జనం చేశారు. ఈకార్యక్రమంలో పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్, ఆలయ ఈఓ పట్టెం గురుప్రసాద్, ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి, సూపరెండెంట్‌లు శ్రీధర్‌బాబు, కోదండపాణి, టెంపుల్ ఇన్స్ పెక్టర్‌లు విఘ్నేష్, రవి, స్థానిక సర్పంచ్ శాంతిసాగర్‌రెడ్డి, ఎంపీటీసీ సుధీర్, ఆలయ మాజీ ఛైర్మన్ మణినాయుడు, మాజీ సర్పంచ్ మధుసూధన్‌రావులతో పాటు ఆలయ, ఉత్స వ ఉభయదారులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

## నేతమ్స్ షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం
# రైతుల బకాయిలు వెంటనే చెల్లించాలి



నేతమ్స్ షుగర్ ఫ్యాక్టరీని స్వాధీనం చేసుకున్న రైతులు

నింద్ర, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:

నేతమ్స్ షుగర్ ప్యాక్టరీ రైతులకు చెల్లించవలసిన బకాయిలు వెంటనే చెల్లించాలని నేతమ్స్ షుగర్ ప్యాక్టరీ రైతు సంఘం అధ్యక్షులు ఆదినారాయణరెడ్డి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని నేతమ్స్ షుగర్ ప్యాక్టరీ రైతులకు చెల్లించవలసిన రు.37కోట్లు బకాయిలు చెల్లించలేదని వాటిని చెల్లించే వరకు ప్యాక్టరీ రైతుల స్వాధీనంలోనే వుంటుందని నగరి రూరల్ సిఐ భాస్కర్‌కి వినతిపత్రం అందజేసారు. నేతమ్స్ షుగర్ ప్యాక్టరీ యాజమాన్యం రైతులకు చెల్లించవలసిన బకాయిలు చెల్లించకుండానే ముంబాయికి చెందిన పైనాన్స్ కంపెనీ వారు కోర్టుకి వెళ్ళి ప్యాక్టరీపై పూర్తి అజామాయిషీ మాకే చెందుతుందని అని ప్యాక్టరీని తమ స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. దీంతో రైతులు చిత్తూరు సివిల్ కోర్టుకి వెళ్ళి ప్యాక్టరీని తమ పరిదిలోకి ఆర్డర్ తీసుకొని వచ్చినట్లు తెలిపారు. రైతులకు చెల్లించవలసిన బకాయిలు ఇప్పించడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు ముందుకు వచ్చి రైతులను ఆదుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో శ్రీనివాసులు యాదవ్, వెంకటరామయ్య, పయణి, రమణ, సుబ్రమణ్యం, చంద్రశేఖర్, రవి, రమణరాజు, తదితరులు పాల్గొన్నారు.

## దళిత దంపతులపై
# పోలీస్ కుటుంబీకుల దాడి
## ప్రాణ భయంతో పోలీసులను ఆశ్రయించిన దంపతులు

గంగవరం, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త :





గాయాలకు గుర్తైన గురురాజా, న్యాయం కోసం పోలీసులను ఆశ్రయించిన దళిత దంపతులు

దళిల దంపతులపై ఓ పోలీసు కుటుంబం దాడ చేసిన సంఘటన గంగవరం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. బాధితుల కథనం మేరకు వివరాలిలా.. మండలంలోని గంగవరం పంచాయతీ సాయిబాలాజీ వీధి సమీపంలోని సుబ్బరాయప్ప కుంట వద్ద గురురాజా, రత్నమ్మ అనే దళిత దంపతులు నివాసం ఉంటున్నారు. దళిత దంపతుల నివాసం పక్కనే సుబ్రమణ్యంనాయుడు అనే హెడ్‌కానిస్టేబుల్ కూడా తన కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటున్నాడు. సుబ్రమణ్యం నాయుడు పాలసముద్రం పోలీస్ స్టేషన్ నందు హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. తన నివాసం పక్కనే సుబ్రమణ్యంనాయుడు కుంట పొరంబోకు స్థలాన్ని కబ్జా చేసి కారు పార్కింగ్‌కు షెడ్డును ఏర్పాటు చేసుకున్నాడు. అక్కడే గురురాజా కూడా తన ద్విచక్రవాహనాన్ని పార్క్ చేసుకునేవాడని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 13న కానిస్టేబుల్ కుమారుడు నవీన్ గురురాజాకు చెందిన ద్విచక్రవాహనాన్ని ఈడ్చి పక్కకు తోసేశాడు. ఈ విషయమై దళిత దంపతులు నవీన్‌ను అడగగా మీకేమే నేను సమాధానం చెప్పేది అంటూ సదరు దంపతులపై దౌర్జన్యానికి పాల్పడి దాడి చేశాడని, వారు అరచి కేకలు వేయడంతో సుబ్రమణ్యంనాయుడు అతని భార్య సులోచన, కుమార్తె భానులు తక్కువ వారితో మాటలెందుకు తరిమేయండిరా అంటూ తమ కుమారుడికి వత్తాసు పలకడంతో పాటు అందరు మూకుమ్మడిగా దాడి చేసి దళిత దంపతులను విచక్షణరహితంగా చితకబాదారు. దాడి విషయంపై మీరు ఎవరికైనా చెప్పిన, ఫిర్యాదులు చేసిన మమ్మల్ని ఏమిచేయలేరు అంటూ నేను తలచుకుంటే మీ అంతు చూస్తామంటూ భయభ్రాంతులకు గురి చేశారని వాపోయారు. పోలీస్ కుటుంబీకుల నుండి తమకు రక్షణ కల్పించి న్యాయం చేయాలని దళిత దంపతులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. గంగవరం అర్బన్ సిఐ ప్రసాద్ దళిత దంపతులకు తప్పక న్యాయం చేస్తామని తెలిపారు. సోమవారం రాత్రి దళితులపై దాడి చేసిన ప్రదేశాన్ని సిఐ పరిశీలించి విచారిస్తున్నారు.

# నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలి
## - ఆరూరులో ఘటన- దరకాస్తులో విషాదఛాయలు



మృతుడు చల్లా కృష్ణయ్య

చిట్టమూరు, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త

నిర్లక్ష్యం అనే పదం చాలా చిన్నదయినప్పటికీ దానివలన కలిగే నష్టం చాలా పెద్దది కావచ్చు. కొన్నిసార్లు గాయం కావచ్చు, మరికొన్నిసార్లు ప్రాణాలు సైతం పోవచ్చు. అందుకే నిర్లక్ష్య ధోరణిలో ఎప్పుడూ ఉండకూడదని పెద్దలు చెబుతారు. కానీ, అదే నిర్లక్ష్యం ఓ వ్యక్తి నిండు ప్రాణాన్ని తీసుకోవడంతో పాటు ఆ కుటుంబం వీధినపడిన సంఘటన చిట్టమూరు మండలం దరకాస్తు గ్రామంలో చోటుచేసుకుంది. ఉదయం భార్య, కుటుంబ సభ్యులతో ఉత్సాహంగా గడిపిన వ్యక్తి సోమవారం మధ్యాహ్నానికి అకాల మరణం చెందడంతో ఆ గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. గత వారంరోజుల క్రితం ఇదే గ్రామానికి చెందిన ఓ యువకుడు భార్యపై అలిగి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మరువక ముందే, ఇదే గ్రామంలో అదే వడ్డెపాలేనికి చెందిన చల్లా కృష్ణయ్య (52) నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ట్రాక్టర్ కింద పడి చనిపోయిన విషయాన్ని గ్రామస్థులు జీర్ణించుకోలేకపోతున్నారు. వివరాలిలా ఉన్నాయి. దరకాస్తు గ్రామానికి చెందిన చల్లా కృష్ణయ్య వృత్తిరీత్యా ట్రాక్టర్ డ్రైవర్, అలాగే కూలీ పనులు చేసుకొని జీవనం సాగించేవాడు. సోమవారం పని నిమిత్తం ఆరూరు గ్రామానికి చెందిన బసవనూరు అశోక్ అనే యజమాని ట్రాక్టర్‌లో తోలకానికి వెళ్లాడు. అయితే గ్రామంలో ఏర్పడిన కూలీల కొరతతో మరొక కూలీ సహాయంతో మరో వ్యక్తికి పొలాల్లో ఎరువు తోలేండుకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. ఇందులో భాగంగా కృష్ణయ్య డ్రైవర్ పనితో పాటు తనతో ఉన్న మరో కూలీతో సిద్ధమై ట్రాక్టర్‌ను గేర్‌లో పెట్టి ఎరువు చల్లుతుండగా ట్రాక్టర్ ముందు ఉన్న పొలం గట్లను దాటుతుందన్న తొందరలో ట్రక్కుపై నుంచి ఇంజన్ స్టీరింగ్ అందుకోబోయాడు. అయితే కృష్ణయ్య లుంగీ ట్రాక్టర్ భాగాలకు తగులుకొని ట్రాక్టర్ చక్రాల కిందపడిపోయాడు. దీంతో అతను అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. దీంతో ఉన్న ఒక్కగానొక్క కూలీ సమాచారంతో 108లో నాయుడుపేట ప్రభుత్వాసుపత్రికి చేర్చేలోపే మరణించినట్లు తెలిపారు. స్థానిక పోలీసులు సంఘటన స్థలంతో పాటు నాయుడుపేట ప్రభుత్వాసుపత్రికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు కృష్ణయ్యకు వివాహమైన ఇద్దరు కుమార్తెలు, భార్య ఉన్నారు. ఏదిఏమయినా విధి నిర్వహణలో ముఖ్యంగా వాహన చోదకులు తమ పనిలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఇలాంటి పరిస్థితులు ఎదురవుతాయన్న ప్రశ్న పోలీసుల నుంచి ఎదురవుతుంది.

# 23 కేజీలు గంజాయి. నగదు పట్టివేత
## - ముగ్గురు అరెస్టు

బుచ్చినాయుడు కండ్రిగ, సెప్టెంబరు 16 ప్రభాతవార్త:



మండలంలోని శ్రీకాళహస్తి-చెన్నై మెయిన్ రోడ్డు ఆలత్తూరు క్రాస్‌రోడ్డు దగ్గర ఆదివారం గంజాయి తరలిస్తున్న స్కార్పియో వాహనాన్ని దాడి చేసి అదుపులోకి తీసుకోవడం జరిగిందని సీఐ ముత్తయ్య తెలిపారు. సీఐ, స్థానికుల సమాచారం మేరకు గంజాయి తరలిస్తున్న సమాచారం తెలుసుకుని సీఐ, తహసీల్దార్ సుబ్రహ్మణ్యం, ఎస్ఐ విశ్వనాథనాయుడు, పోలీసు సిబ్బందితో ఆలత్తూరు క్రాస్ వద్ద గంజాయి తరలిస్తున్న వాహనాన్ని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. ఇందులో 23 కేజీల గంజాయి, రూ.50 వేలనగదు స్వాధీనం చేసుకుని ఇద్దరిని అరెస్టు చేశారు. దీని విలువ 25 లక్షలుగా ఉంటుందని తెలిపారు. దుండగులు ఒరిస్సాకు చెందిన మహబూబ్ బాషా, దిలీప్, క్షత్రియగా గుర్తించడం జరిగిందన్నారు. ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. దాడులో హెడ్ కానిస్టేబుల్ నాగరాజు, అరుణ్, మనీలు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంఎస్ సుబ్బలక్ష్మి జయంతి
## నివాళులర్పించిన నగర మేయర్ డాక్టర్ శిరీష

తిరుపతి కార్పొరేషన్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త



ప్రముఖ సంగీత విధ్వాంసురాలు ఎంఎస్ సుబ్బులక్ష్మి 108వ జయంతి సందర్భంగా సోమవారం ఉదయం ఆర్టీసి బస్టాండ్ కూడలిలో ఆమె విగ్రహానికి తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, శ్రీ వెంకటేశ్వర సంగీత కళాశాల ప్రిన్సి పాల్ అధ్యాపకులు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ ఎస్వీ సంగీత నృత్య కళాశాల ప్రిన్సి పాల్ డాక్టర్ ఉమా ముద్దుబాల ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా మేయర్ శిరీష మాట్లాడుతూ సంగీత సరస్వతి ఎంఎస్ సుబ్బలక్ష్మి జయంతి వేడుకలు జరుపుకోవడ మన అదృష్టమని తెలియజేశారు. ఆమె గానంతో చేసిన సుప్రభాతంతో మేలుకొలుపుతుందని తెలిపారు. శ్రీనివాస సేతు నిర్మాణ దశలో విగ్రహాన్ని అక్కడి నుంచి తొలగించడం జరిగిందన్నారు. నిర్మాణ పనులు పూర్తి కావడంతో తిరిగి యధాస్ధానంలో ప్రతిష్టించడం జరిగిందని తెలిపారు. అనంతరం శ్రీ వెంకటేశ్వర సంగీత నృత్యకళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని సుబ్బలక్ష్మి గానం చేసినటువంటి కొన్ని కీర్తనలు పాడి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీషాతో పాటు సంగీత నృత్య కళాశాల ప్రిన్సి పాల్ డాక్టర్ ఉమా ముద్దుబాల, అప్కాన్స్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## వెంకటగిరి మున్సిపాలిటిలో లోపించిన పారిశుద్ధ్యం

4వ పేజీలో



# భోళాశంకరుని దర్శనం : భక్తుల సంబరం

శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం భక్తులతో కిట కిట లాడింది. వరుస సెలవులతో భోళాశంకరుని దర్శనానికి భక్తులు కడలి తరంగాల్లా కదలి వచ్చారు. అధికారులు అందించిన సమాచారం మేరకు 30వేల మంది దర్శించుకున్నట్లు అధికారులు తెలిపారు. రాహుకేతుదోష నివారణ పూజలు 5003 జరిగినట్లు వివరించారు. సోమవారం అభిషేకాలకు ఎంతో ప్రాధాన్యత ఉంది. ఈ నేపథ్యంలో రికార్డు స్థాయిలో 188 అభిషేకాలు, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 61 జరిగినట్లు తెలిపారు. ప్రత్యేక దర్శనం టిక్కెట్లు 6వేలకు పైగా అమ్ముడు పోయాయి. అయితే కొన్ని సంస్కరణలతో భోళాశంకరుని దర్శనంతో భక్తులు సంబరపడ్డారు. ఆలయంలో భాళాశంకరుని దర్శనానికి భక్తులు తహ తహ లాడారు. సోమవారం ఆలయం భక్తులతో కళ కళ లాడింది. ఉదయం అభిషేకాలకు విశేష సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. సోమవారం ఓ వైపు మృత్యుంజయునికి అభిషేకాలు, మరో వైపు స్వామి అమ్మవార్ల కళ్యాణం కార్యక్రమాలతో ఆలయంలో సందడి చోటు చేసుకుంది. రోజు రోజుకు స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణానికి ప్రాధాన్యత పెరుగుతుంది. గతంలో ఆలయమే నిత్యకళ్యాణం నిర్వహించేది. కానీ నేడు దానిని కూడా ఆర్జిత సేవగా మార్చారు. దాంతో వచ్చిన భక్తులు అభిషేకాలకు అవకాశం లేకుంటే కళ్యాణోత్స వానికి ప్రాధాన్యత ఇస్తున్నారు.

### నిత్యకళ్యాణంకు పచ్చతోరణం:

శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది. ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహాత్మ్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆధ్మాత్మిక చింతక కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమ వైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. సోమవారం ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణోత్స వానికి విశేష స్పందన వచ్చింది. గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణ కార్యక్రమాలు నిర్వహించారు.



శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిత్యకళ్యాణోత్సవం దృశ్యం

## నిరంతర గీతా పఠనంతో మానసిక ప్రశాంతత

శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త



నిరంతర గీతా పఠనం, అధ్యయనంతో జీవికి మానసిక ప్రశాంతత చేకూరుతుందని ప్రవచన కర్త శ్రేయోనంద మాతాజీ అన్నారు. శుకబ్రహ్మాశ్రమం, శ్రీకాళహస్తీశ్వరాలయం సంయుక్తంగా గీతా సప్తాహం ఆరవ అధ్యాయం ప్రవచనాలను ముత్యాలమ్మగుడివీధి కళ్యాణమండపంలో ఏర్పాటు చేసారు. ముగింపు సమావేశానికి ముఖ్యఅతిధిగా మాజీ శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాతాజీ మాట్లాడుతూ 6 రోజుల పాటు గీతా సారాన్ని కొంత వరకు అయినా ప్రజలు ఆకళింపు చేసుకున్నారన్నారు. జీవుని దైవాత్మతతో అనుసంధానం చేసి కర్మబుద్దులను సంస్కరించుకోవాల్సి ఉందన్నారు. నిరంతర గీతా స్మరణం మానవుని సన్మార్గంలో నడుపుటయే కాక మానవుని జీవిత రహస్యాన్ని తెలియజేస్తుందన్నారు. సర్వం పరమాత్మ మయం అన్నారు. మన శరీరం కేవలం అశాశ్వతమనే సత్యాన్ని మానువుడు గ్రహించినపుడు తప్పులు, తప్పిదాలకు పాల్పడడని స్వార్ధానికి స్వస్తి చెబుతారని మాతాజి వివరించారు. అన్ని జన్మల కన్నా మానవ జన్మ మహోన్నత మైనదన్నారు. ఈ జన్మను సార్ధకం చేసుకోవాలన్నారు. గత కర్మ ఫలాల వాసనలను తొలగించుకొని భగవంతునికిమనసుతో అనుసంధానం చేసుకునొ జీవుడు నిరంతర సాధన సాగాలన్నారు. ఈ సందర్భంగా ప్రవచన కర్త శ్రేయానంద సరస్వతిని మాజీ చైర్మెన్ దుశ్శాలువతో సత్కరించారు. స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందించారు. ఈ కార్యక్రమాల్లో ఆయనతో పాటు పేట జనార్ధన్, రత్నం రెడ్డిలు పాల్గొన్నారు.

## శివయ్య సన్నిధిలో గుంటూరు జిల్లా డిఈఓ

.శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త



శ్రీకాళహస్తీశ్వరాలయానికి సోమవారం గుంటూరు జిల్లా విద్యాశాఖాధికారి పి.శైలజ కుటుంబసభ్యులతో విచ్చేశారు. ఆలయంలో స్వామిఅమ్మవార్లను ప్రత్యేకదర్శనం చేసుకోవడంతో పాటు పూజలు నిర్వహించుకున్నారు. ఆలయంలో శిల్పకళ అద్భుతమని ప్రత్యేకంగా క్షేత్రపాలకుడు కాలభైరవస్వామిని దర్శించుకోవడం అమ్మవారి ఆలయం పైభాగంలో రాశుల ఏర్పాటు చేయడం, ఆలయంలో ఆదిశంకరాచార్యులు ప్రతిష్టించిన స్పటిక శివలింగంతోపాటు గురుదక్షిణామూర్తిని దర్శించుకున్నారు. అనంతరం వీరికి ఆలయాధికారులు మృత్యుంజయస్వామి సన్నిధి వద్ద స్వామిఅమ్మవార్ల తీర్ధప్రసాదాలను అందించి వేదపండితుల ఆశీర్వచనాలను అందించారు. దర్శన ఏర్పాట్లు పర్యవేక్షించిన వారిలో డిఈవో ప్రోటోకాల్ అధికారి కెవి.ప్రశాంత్, ఆలయాధికారులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్షణ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

-జెఏసి రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఏవినాగేశ్వరరావు



శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త

సమగ్ర శిక్షలో దశాబ్ద కాలంపైగా కాంటాక్టు ప్రాతిపదికన పనిచేస్తున్న ఉద్యోగులను ప్రభుత్వం వెంటనే రెగ్యులరైజ్ చేయాలని సమగ్ర శిక్ష రాష్ట్ర జెఏసి గౌరవాధ్యక్షులు ఏవి.నాగేశ్వరరావు అన్నారు. తిరుపతిలోని వేమన విజ్ఞాన కేంద్రంలో సోమవారం రాయలసీమ జోనల్ పరిధిలోని సమగ్ర శిక్ష జెఏసి ఉద్యోగులు సమావేశాన్ని నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్యఅతిధిగా హాజరైన నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉద్యోగులందరికీ సమానంగా ఉద్యోగ భద్రత కల్పించాలని హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని కోరారు. సమ్మె కాలనికి సంబందించి బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో ఉద్యోగులతో చేయించుకున్న లోపభూయిష్టమైన అగ్రిమెంట్లు సవరించాలని కోరారు. జెఏసి నాయకులు కాంతారావు, మునిరత్నం, రవి, శివకుమార్, కెవి.ప్రశాంత్, సుబ్రమణ్యం, పెంచలయ్య, దేవరాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నతాధికారులకు నివేదికను పంపిస్తాం..ఎపిఎం

.తొట్టంబేడు, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త

మండలంలోని చియ్యవరం గ్రామంలో జరిగిన వెలుగు అవినీతి అక్రమాలోపై ఉన్నతాధికారులకు సమగ్ర నివేదికను పంపుతామని ఎపిఎం గురుమూర్తి తెలిపారు. సోమవారం వార్త దినపత్రికలో 'వెలుగులో అవినీతి చీకట్లు-రూ.1.70కోట్లు నగదు స్వాహ' అన్న శీర్షికన వార్త ప్రచురితం కావడంతో స్పందించిన అధికారులు ఈసంఘటనపై విచారణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించినట్లు సమాచారం. అయితే ఉన్నతాధికారులు ఏం చర్యలుతీసుకుంటారో, ఎలాంటి విచారణ చేస్తారో తెలియాల్సి న అవసరం ఉంది. ఇప్పటికే సంఘమిత్రలను ఎపిఎం సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. అయితే సిసి రేవతిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలంటే ఉన్నతాధికారుల చేతుల్లో ఉందని ఎపిఎం తెలిపారు. అయితే స్వాహాచేసిన మూడు రోజుల తర్వాత చెల్లిస్తామని తెలిపినట్లు వివరించారు. చియ్యవరంలోనే కోట్లు రూపాయలు సంఘమిత్రలు తమ చేతివాటాన్ని ప్రదర్శించారంటే ఇక మండలంలో ఎక్కడెక్కడ అవినీతి జరిగిందో తెలియాల్సి న అవసరం ఉంది.

## ఉద్యానవన నర్సరీని తనిఖీచేసిన డైరెక్టర్

శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి మండలంలోని ఉద్యానవన నర్సరీని తిరుపతి జిల్లా డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ కె.శ్రీనివాసులు తనిఖీచేశారు. ఈ సందర్భంగా ఉద్యానవన నర్సరీని తనిఖీచేసి తగిన సలహాలుసూచనలు తెలియజేశారు. నాణ్యమైన మొక్కల పెంపకం చేసి రైతులకు అందుబాటులో ఉంచాలని నర్సరీని మొక్కల పెంపకంలో తగిన జాగ్రత్తలను తీసుకోవాలని తెలిపారు. అనంతరం మండలంలోని ఉద్యానవన పంటలు సాగుచేస్తున్న రైతులు పొలాలు క్షేత్ర సందర్శన చేశారు. తొండమనాడు గ్రామం నందులో ఉన్న బత్తిరెడ్డి సాగుచేస్తున్న ఆయిల్‌ఫాం తోటని సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పంటల సాగుపై అవగాహన కల్పించాలని తెలియజేశారు. పంట వివరాలు ఈ'క్రాప్ కింద నమోదు చేశారా?లేదా అని డ్రిప్ పరికరాలు నమోదు జరిగిన వివరాలను ఉద్యానవన అధికారిని అడిగి తెలుసుకున్నారు. ఈ పంట వందశాతం పూర్తవ్వాలని తెలిపారు. రైతులందరు పంట మార్పిడి క్రింత వారికి బదులు ఆయిల్‌ఫాం సాగు పెద్ద ఎత్తున చేపట్టాలని అన్ని గ్రామాల్లో శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. కనీస మద్దతు ధర కలిగిన ఉద్యాన పంట ఇది ఒక్కటే అన్నారు. రైతులందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన అధికారి బి.దశరధరామిరెడ్డి, మరియు జిల్లా మైక్రో ఇరిగేషన్ అధికారి సతీష్, ఉద్యానవన అధికారి పుష్పలత పాల్గొన్నారు.

## 108 అంబులెన్స్ సర్వీసుల్లో ఉద్యోగ దరఖాస్తులకు ఆహ్వానం

శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త

108 వాహనాల్లో పైలట్/డ్రైవర్ పోస్టులకు మరియు ఎమర్జెన్సీ మెడికల్ టెక్నిషియన్(ఈఎంటి) పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు 108 సర్వీస్ జిల్లా మేనేజర్ ఓ ప్రకటనలో తెలిపారు. పైలట్(డ్రైవర్) పోస్టుకు అభ్యర్ధి పదోతరగతి ఉత్తీర్ణత ఉండాలని, హెవీ లైసెన్స్/హెవీ లైసెన్సు ఎల్ఎల్ఆర్ కలిగి ఉండఅలని, 35 సంవత్సరాలకు కంటే తక్కువ వయస్సు కలిగి ఉండాలని, ఇంగ్లీషు చదవడం మరియు వ్రాయడం తెలిసి ఉండాలన్నారు. ఇక ఈఎంటి పోస్టులకు జిఎన్ఎం, బిఎస్సీ లైఫ్ సైన్సెస్, బి.ఫార్మసీ, బిఎస్సీ నర్సింగ్ కోర్సులు చేసి ఉండాలన్నారు. వివరాలకు తిరుపతిలోని మధురనగర్‌లోని మున్సిపల్ పార్కురోడ్డులో ఉన్న 108 సర్వీసెస్ జిల్లా కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

## ఆకట్టుకున్న శివగణేష నిమజ్జనోత్సవం

-హాజరైన బొజ్జలబృందమ్మ



శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త

పట్టణంలోని కుమారస్వామి వద్ద తెలుగుయువత నాయకుడు వంకాయల సిద్దులయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శివనాట్యగణపతి విగ్రం ఎంతగానో ఆకట్టుకుంది. ప్రతి ఏడాది ఇక్కడ వినాయక ప్రతిమను ఏర్పాటు చేసి నిమజ్జనోత్సం చేస్తున్నారు. ఈనేపధ్యంలో ఈఏడాది వంకాయల సిద్దులయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిమజ్జనోత్సవంలో భాగంగా సోమవారం సాయంత్రం పూజలు నిర్వహించారు. కార్యక్రమాలకు ముఖ్యఅతిధులుగా ఎంఎల్ఏ మాతృమూర్తి బొజ్జలబృందమ్మ, డిఎస్పి నరసింహమూర్తి దంపతులు, మాజీ మార్కెట్‌కమిటీ ఛైర్మన్ చెంచయ్యానాయుడు, మిన్నల్‌రవి, గంగలపూడిహరి, ట్రస్టుబోర్డుమాజీ సభ్యులు వాకచర్ల గుర్రప్పశెట్టి కార్తీక్‌రెడ్డి, సుబ్బయ్య, పేటబాలాజీ, ప్రకాష్, మాజీ టౌన్‌బ్యాంకు ఛైర్మన్ డివి.నారాయణ, బిసి నాయకుడు మునిరాజయాదవ్, ఎంఎస్‌రెడ్డి, అనిల్, వెంకటేశ్వరచౌదరి, పట్టణ మహిళా నాయకురాళ్ళు మల్లీశ్వరమ్మ, సుమతమ్మ, సుభాషిణిలు పాల్గొన్నారు. వీరిని యువత నాయకులు దుశ్శాలువతో సత్కరించి గణపయ్య తీర్ధప్రసాదాలు అందించి సత్కరించారు. నిమజ్జనోత్సవానికి కుమారస్వామివీధి నుంచి బయలుదేరి నాలుగుమాడావీధుల్లో వైభవంగా నిమజ్జనోత్సవం సాగింది.

## వృద్దులకు పండ్లు, దుస్తులు పంపిణీ

శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త



కేంద్రమంత్రి సత్యకుమార్ పుట్టినరోజును పురస్కరించుకుని పేదలకు, వృద్దులకు దుస్తులు, పండ్లును బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా.ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో లోబావి మార్గంలో ఉన్న వృద్దాశ్రమ ఆవరణలో పంపిణీచేశారు. సుమారు 110 వృద్దులకు, పేదలకు, సెక్యూరిటీ సిబ్బందికి, స్వీపర్లకు వివిధ రకాల పండ్లు, దుస్తులు చీరలు జాకెట్లు పంచెలు దుప్పట్లు పంపిణీచేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అసెంబ్లీ కోకన్వీనర్ మేళాగారంసుబ్రమణ్యంరెడ్డి, ఎస్వీరమణ, జనసేన విజయ్‌కుమార్, గోపాల్, పట్టణ అధ్యక్షుడు గరికపాటి రమేష్‌బాబు, మద్దు వాసుయాదవ్, డిల్లీకుమార్ పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## తండ్రి లాంటి విశ్రాంత ఉద్యోగుల ఆశీస్సులు



పుత్తూరురూరల్, సెప్టెంబరు 16 ప్రభాతవార్త:

తనకు తన తండ్రి ఆశీస్సులతో పాటు, తండ్రి లాంటి విశ్రాంత ఉద్యోగుల ఆశీస్సులు లభించడం తన అదృష్టమని నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ తెలిపారు. సోమవారం పుత్తూరులోని రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల భవనంలో ఎమ్మెల్యే విశ్రాంత ఉద్యోగుల సంఘ సభ్యులు, చెన్నైకి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త శోభారాజు వారిచే ఘనంగా సన్మానం జరిగింది. పుత్తూరు, నగరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గాలి ముద్దుకృష్ణమనాయుడు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చెన్నైకి చెందిన పారిశ్రామికవేత్త శోభారాజు పుత్తూరులోని రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల భవన నిర్మాణానికి రూ.6 లక్షలు విరాళంగా అందించారు. అనంతరం భవనంలో ఏర్పాటుచేసిన శోభారాజు అమ్మమ్మ, తాతయ్య, తల్లిదండ్రులు, వారి దంపతుల ఫోటోలను నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం, పుత్తూరు గౌవాధ్యక్షుడు గుణశేఖర్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర సహాధ్యక్షులు యుగంధర్‌రాజు విశ్రాంత ఉద్యోగుల సమస్యలపై ఎమ్మెల్యేకి అమరాందం సమర్పించారు. రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం పుత్తూరుశాఖ అధ్యక్షుడు భాస్కర్‌రాజు మాట్లాడుతూ 2007 సంవత్సరంలో అప్పటి నగరి దివంగత నేత మాజీ ఎమ్మెల్యే ఎమ్మెల్యే గాలి ముద్దుకృష్ణమనాయుడు పుత్తూరు, కార్వేటినగరం రోడ్డులో రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల భవనం నిర్మాణానికి భూమిపూజ చేయగా నేడు భవన నిర్మాణం పూర్తయిన తరువాత ఆ కార్యక్రమంలో వారి కుమారుడు ప్రస్తుత ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ పాల్గొనడం అభినందనీయమని విశ్రాంత ఉద్యోగులకు అండగా ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇవ్వడం సంతోషకరమైన విషయమన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం పుత్తూరు శాఖ కార్యదర్శి కుప్పయ్య, సభ్యులు రామచంద్రరాజు, మురళి, బాలసుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## రోజాకి అభినందనలు

పుత్తూరురూరల్, సెప్టెంబరు 16 ప్రభాతవార్త:



ఏపీ వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా పదవిని స్వీకరించిన నగరికి విచ్చేసిన రోజాకి వారి నివాసంలో పదవి రావడం పట్ల ఘనంగా పూలమాల వేసి శాలువలు కప్పి సన్మానం చేశారు. పార్టీలో అంకితభావంతోపని చేస్తూ పార్టీ కార్యకర్తలకు నాయకులకు అందుబాటులో ఉంటూ గత 14 సంవత్సరాలుగా నగరి నియోజ కవర్గ ప్రజలకు సేవలందిస్తూ, రాష్ట్ర మంత్రిగా ఎనలేని సేవలు చేసిన రోజాకి పార్టీలో సముచిత స్థానం కల్పించడం పట్ల అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు హరి, మోహన్‌రెడ్డి, నారాయణరెడ్డి, మునెయ్య, సత్య, ఉదయకుమార్, రాజేష్, కృష్ణ ముదిరాజు, చిన్న, రమేష్, చిరంజీవి, మనోహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాడితోనే రైతుల ఆర్ధికాభివృద్ధి

### టిడిపి మండల అధ్యక్షుడు తిరుమల రెడ్డి

రామచంద్రాపురం, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:



పాడి పశువులతోనే ఆర్థికంగా అభివృద్ధి సాధించగలరని టిడిపి మండల అధ్యక్షుడు తిరుమల రెడ్డి అన్నారు. సోమవారం పశుగణాభివృద్ధి సంస్థ రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆధ్వర్యంలో పివి పురంలో ఉచిత పశువైద్యశిబిరం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి అభివృద్ధికి ప్రభుత్వం అనేక పధకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. పశువుల గర్భకోశ వ్యాధులకు ప్రత్యేక చికిత్సలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పశుగణాభివృద్ధి సంస్థ డిప్యూటీ డైరెక్టర్ బాలసుబ్రమణ్యం, అధికారులు హేమకుమార్, జయకిషోర్, టిడిపి సీనియర్ నాయకుడు జనార్ధన్ చౌదరి, నాయకులు రాజేష్, మల్లిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పాకాల మండలానికి హెచ్‌పి, భారత్ గ్యాస్ ఏజెన్సీల అవసరముంది

పాకాల, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త




పాకాల మండలం పరిధిలో గత 25 ఏళ్ల కాలంలో పట్టణ పరిధి చాలా వేగంగా పెరగడమే కాకుండా ప్రజల వంట గ్యాస్ వాడకం విపరీతంగా పెరిగింది. రాబోయే రోజులలో పాకాల రైల్వే జంక్షన్ ద్వారా రైల్వే డిపో సేవలు మరింతగా విస్తరించే దిశగా కేంద్రం అడుగులు వేస్తున్న విషయం తెలిసిందే. అందువల్ల భవిష్యత్ పట్టణ ప్రజల అవసరాల దృష్టిలో ఉంచుకొని పేదవాడు నుంచి ధనికుడు వరకు ప్రతినిత్యం ఉపయోగించే వంట గ్యాస్ సిలిండర్ అటు టీ దుకాణం నుంచి పెద్ద హోటల్ వరకు ప్రతినిత్యం అవసరమయ్యే ఈ వంటగ్యాస్ సిలిండర్ మరికొన్ని కొత్త ఏజెన్సీలను అనుమతించి పాకాల ప్రజలకు వాటి ద్వారా నూతన గ్యాస్ పైప్ లైన్ సేవలు అందుబాటులోకి తీసుకురావాలని అభివృద్ధి దశలో ముందడుగు వేస్తున్న సమయంలో కొత్త విధానంలో స్థానిక ప్రజలు అవసరాలను దృష్టికి ఉంచుకొని మరొక హెచ్‌పి, భారత్ గ్యాస్ లాంటి కొత్త సంస్థలు కావాలని ప్రజలు పెద్ద ఎత్తున కోరుతున్నారు. ఈ ఆధునిక కాలంలో పాకాల మండలంలో కూడా గ్యాస్ ఏజెన్సీలను పెంచి రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే విధంగా అధికారులు, నాయకులు, చొరవ చూపాలని ప్రజలు, నారా యువశక్తి ఏపీ ప్రెసిడెంట్ మచ్చా దొరస్వామి నాయుడు, నారా సుబ్రమణ్యం నాయుడు కోరుతున్నారు.

## ఘనంగా మంత్రి సత్యకుమార్ జన్మదిన వేడుకలు

నాయుడుపేట, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త



నాయుడుపేట పట్టణంలో సోమవారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వై.సత్యకుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం బిజెపి నాయకులు బొల్లకాయల విజయభాస్కర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. పలువురు బిజెపి నాయకులు మాట్లాడుతూ ఆరోగ్యశాఖ మంత్రి వై.సత్యకుమార్ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో సంతోషంగా జీవించాలని, ఎన్డీఏ ప్రభుత్వ నేతృత్వంలో రాష్ట్ర అభివృద్ధికి తనవంతు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బీజేపీ నాయకులు డాక్టర్ రంగినేని కృష్ణయ్య, అమరావతి రామయ్య, ఆశా చెంచుకృష్ణయ్య, కొప్పోలు సుబ్రహ్మణ్యం, దువ్వూరు మధుసూదన్‌రెడ్డి, బొల్లకాయల ధనుష్, పట్టుకోట రవి, ఈశ్వరయ్య, వేణయ్య, ఆడిటర్ రాజా, న్యాయవాది పొట్టపూడి శ్రీనివాసులు, పుట్టు సూరిబాబు, ఆరూరు సుధాకర్, అశోక్, శివ, షేక్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దేవతకు పూజలు:శాంతికి చిహ్నాలు

బొజ్జల బృందమ్మ

శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త

గ్రామ దేవతలకు పూజలు, అబిషేకాలు, కొలుపులు ఆయా ప్రాంతాల్లో శాంతి సౌఖ్యాలకు చిహ్నాలని బొజ్జల బృందమ్మ అన్నారు. సోమవారం పట్టణంలోని విఎం పల్లిలో నూతనంగా నిర్మించిన గంగమ్మ ఆలయానికి కుంబాభిషేకం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిదిగా యువకులు శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి తల్లి బృందమ్మను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె గ్రామంలోని ఇంటింటికి వెళ్ళిక్షేమ సమాచారాలు అడిగి తెలుసుకున్నారు. తరువాత భక్తి శ్రద్దలతో గంగమ్మ తల్లి పూజల్లో పాల్గొన్నారు. ఈ ప్రాంతాన్ని సుభిక్షంగా చూడాలని తల్లిని వేడుకున్నట్లు బృందమ్మ వివరించారు. తరువాత ఆమె అన్నదానంలో పాల్గొని పేదలకు భోజనాలు అందించారు. ఈకార్యక్రమాలను గ్రామానికి చెందిన మల్లీశ్వరీ కూలి సన్ని, కోబాక్ లక్ష్మణ్,, రామకృష్ణ, వెంకయ్య బాబు, సాయిచరణ్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విఎంపల్లి వాసులు బృందమ్మను సత్కరించారు. గంగమ్మ తల్లి ప్రసాదాలతో పాటు శాలువతో సత్కరించారు.

## తొండమాన్‌పురం ఆలయంలో వారానికి ఒక రోజు లడ్డులు

శ్రీకాళహస్తిరూరల్, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి మండలం తొండమాన్ పురంలో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఇక వారానికి ఒక రోజు టిటిడి లడ్డులను అందించే పథకాన్ని టిటిడి ప్రవేశ పెట్టింది. తొండమాన్ చక్రవర్తిచే నిర్మించిన తొండమాన్ పురం ఆలయాన్ని ఇటీవల కాలంలో టిటిడి అన్ని దశల్లో అభివృద్ధి చేసారు. ఇక్కడ భక్తుల సౌకర్యార్థం కళ్యాణ మండపాన్ని నిర్మించటమే కాకుండా ఆలయాన్ని ఎంతో సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దారు. ఇక్కడ ప్రతి రోజూ నిత్యపూజలు, అభిషేకాలతో విరాలజిల్లుతుంది. రాబోవు రోజుల్లో వారంలో ఒక రోజు మాత్రమే 250 నుంచి 500 లడ్డుల వరకు సరఫరాకు అందుబాటులోకి తెచ్చారు. ఇక భక్తులు కొండ లడ్డుల కోసం తిరుమల వెళ్ళాల్సిన అవసరం లేదు. తొండమాన్ పురం ప్రకటించే రోజుల్లో ఇక్కడే తీసుకోవచ్చునని టెంపుల్ ఇన్స్పెక్టర్ పి.రవికుమార్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమాల్లో డెప్యూటీ ఇఒ దేవేంద్రబాబు, సూపరింటెండెంట్ జ్ఞాన ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. సోమవారం లడ్డులను అందుబాటులోకి తీసుకురాగా అన్ని అమ్మకమయ్యాయి.

# తిరుపతి డివిజన్

## పీవీ కండ్రిగ మంచినీటి సమస్యను పరిష్కరించిన సర్పంచ్

బుచ్చినాయుడు కండ్రిగ, సెప్టెంబరు 16 ప్రభాతవార్త:

ప్రజా జీవన విధానంలో మంచినీటి అవసరం ఎంతో ప్రధానమైనదని, వారం రోజులుగా మంచినీటి సమస్యతో బాధపడుతున్న పీవీ కండ్రిగ ప్రజల మంచినీటి సమస్య గుర్తించి మరమ్మతుల పనులు చేపట్టి పరిష్కరించడం జరిగిందని సర్పంచ్ ఎనమల కోటమ్మ, ప్రసాద్ పాల్ తెలిపారు. ఈ సందర్భంగా సత్యవేడు నియోజకవర్గ వైసీపీ సోషల్‌మీడియా కో-కన్వీనర్ ఎనమల ప్రసాద్‌పాల్ మాట్లాడుతూ వారం రోజుల క్రితం పీవీ కండ్రి గ్రామానికి తాగునీటిసరఫరా అందించే మోటారు కాలిపోయి మరమ్మతులకు గురవడం జరిగింది. దీంతో గ్రామంలో మంచినీటిసరఫరా సమస్య నెలకొంది. సమస్యను గుర్తించిన ఎనమల కోటమ్మ సమస్య పరిష్కారించారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

ఏర్పేడు, సెప్టెంబరు 16 ప్రభాతవార్త



రాస్ ద్వారా ఉచిత కంటి వైద్య శిబిరం రాష్ట్రీయ సేవా సమితి, రాస్ మహిళా భారతి పాపానాయుడుపేట శాఖ, మరియు నవజీవన్ చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మండలంలోని వికృతమాల గ్రామ సచివాలయంలో సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథి, రాస్ ప్రాజెక్టు అధికారి బాలాజి రెడ్డి మాట్లాడుతూ రాస్ సంస్థ రైతులకు, చేతి వృత్తుల వారికి, చిన్న పిల్లలకు ఉపయోగ పడే కార్యక్రమాలు, వయోవృద్ధులకు వృద్దాఆశ్రమాలు వాటిని నిర్వహిస్తూ సమాజంలో ఆర్థికసాధికారత సాధించడానికి మహిళా సంఘాల కార్యక్రమాలని గత 35సంవత్సరాలుగా రాస్ సంస్థ నిర్వహిస్తోందని పేర్కొన్నారు. అదేవిదంగా గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య పరిస్థితిని మెరుగుపరచడానికి అవసరమైన వైద్య శిబిరాలను నిర్వహించడం జరుగుతుందని అందులో ఈరోజు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో శుక్ల పరీక్షలు, కంటి నుండి నీరు కారడం, కంటి దురద వంటి సమస్యలకు పరిష్కారం దిశగా పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. అదేవిదంగా నవజీవన్ కంటి ఆస్పత్రి వైద్య నిపుణురాలు మాట్లాడుతూ కంటి చూపును పెంచుకోవడానికి ప్రతి ఒక్కరు ఆకుకూరలు పాలు, కోడిగ్రుడ్లు, క్యారెట్, బీట్రూట్, చేపలు వంటి పదార్థాలు తీసుకుంటే ఏ విటమిన్ లభిస్తుందని దీని వల్ల కంటి చూపు మెరుగవుతుందని తెలియజేశారు. 150మంది పరీక్షలు చేయించుకోగా అందులో 45మంది శస్త్ర చికిత్సలకు ఎంపిక చేసినట్లు ఆమె పేర్కొన్నారు. వీరికి ఉచిత ఆపరేషన్ నిర్వహించి మరుసటి రోజు వారి గ్రామం నందు వదలడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచి హేమాక్షి, రాస్ పొదుపు సంఘాల సభ్యులు, రాస్ వయోవృద్ధుల సంఘం అధ్యక్షుడు సిద్దయ్య, వయోవృద్ధుల సిబ్బంది, నిర్వహణ సమాచార వ్యవస్థ ముని పార్థసారథి, నవజీవన్ కంటి ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భర్తీగాని పోస్టులు - కుంటుపడుతున్న అభివృద్ధి

కార్వేటినగరం, సెప్టెంబరు 16 ప్రభాతవార్త:

కార్వేటినగరం ఎంపిడిఓ కార్యాలయంలో గత కొంతకాలంగా కొన్నిపోస్టులు భర్తీకాక పోవడంలో అభివృద్ధి కుంటుపడుతుందని పలువురు అంటున్నారు. ఎంపిడిఓ కార్యాలయంలో సూపరిడెంట్ పోస్టు భర్తీకాక ఖాళీగా వుంది. అలాగే గత నెలరోజులుగా ఎంపిడిఓ సీటు ఖాళీ దర్శనమిస్తోంది. ఏడాది కాలంగా జూనియర్ అసిస్టెంట్‌పోస్టు భర్తీ కాలేదు. అలాగే రెండు సంవత్సరాలుగా ఇద్దరు అటెండర్లు పోస్టులు భర్తీ కాలేదు. కార్యాలయంలో ఐదుపోస్టులు ఖాళీగా ఉండడంతో అభివృద్ధి పనులు వేగవంతం కాక ఆలస్యం అవుతుందని పలువురు చర్చించుకుంటున్నారు. కాగ ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి ఎంపిడిఓ కార్యాలయంలోనిఖాళీపోస్టులనుభర్తీచేస్తేఅభివృద్ధి పనులు వేగవంతం కాగలదని పలువురు చెబుతున్నారు.

## భారీగా తిరుపతి ఎల్.బి.నగర్ వినాయకుని లడ్డు వేలం

తిరుపతి విద్య సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:



తిరుపతిలోని ఎల్.బి.నగర్ లో స్థానికులు ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం నిమర్జన సమయంలో స్వామి వారి పూజలో వుంచిన 30 కిలోల లడ్డు వేలంలో అత్యధిక ధర పలికింది. నిన్న రాత్రి జరిగిన లడ్డు వేలంలో 105100 రూపాయలతో మోహన్ తేజ్ అనే భక్తుడు దానిని వశం చేసుకున్నాడు. కాగా ఈ 30 కిలోల లడ్డును పి.సుబ్రహ్మణ్యం అనే యస్వీయూ విశ్రాంత ఉద్యోగి తయారు చేయించడం విశేషం

## 24వ ఇండియన్ సొసైటీ ఫర్ బుద్దిష్ట్ స్టడీస్ కాన్ఫరెన్స్ కి హాజరైన కృష్ణ మూర్తి

తిరుపతి విద్య, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:



కవికులుగురు కాళిదాస సంస్కృతి విశ్వవిద్యాలయం, ఇండియన్ సొసైటీ ఫర్ బుద్దిస్ట్ స్టడీస్ మరియు కేంద్రియ సంస్కృత విశ్వవిద్యాలయం న్యూఢిల్లీ సంయుక్తంగా నిర్వహించిన 24వ జాతీయ వార్షిక బుద్దిష్ట్ కాన్ఫరెన్స్ సమాపన మహోత్సవానికి జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్లర్ ప్రొ.కృష్ణమూర్తిని ఆహ్వానించడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 24వ వార్షిక జాతీయ బుద్దిష్ట్ కాన్ఫరెన్స్ నాగపూర్ లోని కవికులగురు కాళిదాసు విశ్వవిద్యాలయం నందు జరుగుతున్న సదస్సుద్దేశించి బుద్దిష్ట్ ఫిలాసఫీ ఏదైతే ఉందో అది ప్రస్తుత సమాజానికి అత్యంత దోహదపడు తుందని, బుద్దిజం ద్వారా ప్రత్యేకించి బహుజన హితాయ, బహుజన సుఖాయ అనే అంశాలను భారత దేశంలో వ్యాప్తిచెందడం జరిగిందని ఆయన వివరించారు. అందువల్ల బుద్ధం శరణం గచ్చామి, సంఘం శరణం గచ్చామి అని బౌద్దుని ఆదర్శాలను మనమందరం పాటిస్తూ, సామాజిక అభివృద్ధి కొరకు, దేశ సంరక్షణకు ఉపయోగిస్తూ ముందుకు సాగాలని, ఈ సందర్భంగా ఆయన ఉపదేశించడం జరిగినది. విచ్చేసినటువంటి అందరికీ కూడా ఆయన అభినం దనలు తెలియజేయడం జరిగింది.

## గొప్ప సంగీత కళాకారిణి ఎంఎస్ సుబ్బులక్ష్మి

తిరుపతి, సెప్టెంబర్ 16ప్రభాతవార్త:



అన్ని రకాల మధురగేయాలను, భక్తిసంగీతాన్ని తన గాత్రంతో అందించిన గొప్ప సంగీత కళాకారిణి ఎంఎస్ సుబ్బులక్ష్మిఅని రాయలసీమ రంగస్థలి ఛైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి కొనియాడారు. ఆమె గానం ధ్యానంలా సాగిందని, గానసంగీతం వింటే రోగాలు కూడా నయమయ్యేవన్న నానుడి నిజమనిపిస్తుందన్నారు. ఎంఎస్ జయంతి సందర్భంగా సోమవారం ఉదయం ఆమె విగ్రహానికి అభిషేకాలు, పూజలు చేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా గోపీనాథరెడ్డి మాట్లాడుతూ పదికి పైగా భాషల్లో ఆమె సంకీర్తనలను, శాస్త్రీ, లలితగీతాలను, భజనలను, జానపదగేయాలు, దేశభక్తిగేయాలు ఇలా ఏ భాషలో పాడితే ఆ మాతృభాష మురిసేదన్నారు. తన గాత్రంద్వారా ఎందరో మహానుభావుల గేయాలకు ప్రాణంపోసిన గొప్పసంగీత విద్వాంసురాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాయలసీమరంగస్థలి కళాకారులు, చిగోరా చిత్రపు హనుమంతరావు, పొన్నాలజేజిరెడ్డి, కస్తూపద్మనాభన్, రాజ్యలక్ష్మి, సుధాకర్, వాసు, తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి, చంద్రబాబునాయుడు పాల్గొన్నారు.

## ఖాతాదారులకు తక్కువ వడ్డీకే గృహ,వ్యాపార రుణాలు

-సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జిఎం ధారాసింగ్



తిరుపతి, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:

తమ బ్యాంకు ఖాతాదారులకు తక్కువ వడ్డీకే గృహ, వ్యాపార రుణాలను అందించేలా చూస్తున్నామని, ఖాతాదారులకు సంతృప్తికర సేవలందిస్తామని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ ధారాసింగ్‌నాయక్ తెలిపారు. గృహరుణాలపై 8.35శాతం నుండి ,వ్యాపారులకు 8.50శాతం నుండి రుణాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఖాతాదారులకు మెరుగైనసేవలందిం చేందుకు తమ జికార్ వీధి శాఖను తిరుమల బైపాస్‌రోడ్డులోనికి మార్చడం జరిగిందన్నారు. సోమవారం ఉదయం టిఎంఆర్ కల్యాణమండపం పక్కన విశాలమైన భవనంలో నూతన శాఖను ప్రారంభించుకోవడం, ఖాతాదారులకు మరింత మెరుగ్గా సౌలభ్యంగా సేవలందిస్తామన్నారు. ఈకార్యక్రమంలో జోనల్ హెడ్ హైదరాబాద్, రీజనల్ హెడ్ గుంటూరుఇ, వెంకటేశ్వరరావు, శాఖ హెడ్ బి.రాజ్‌కమల్, బ్యాంకు ఉద్యోగులు, ఖాతాదారులు పాల్గొన్నారు.

## ఓజోన్ ను రక్షించడం మనందరి బాధ్యత

డాక్టర్ రమేష్ నాథ్ లింగుట్ల




తిరుపతి విద్య, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:

ప్రకృతి ప్రేమికులు, పర్యావరణ రక్షకులు రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ రమేష్ నాథ్ లింగుట్ల ఆధ్వర్యంలో సోమవారం ఓజోన్ పరిరక్షణా దినోత్సవం సందర్భంగా తిరుపతి నగరంలోని పలు ప్రధాన కూడళ్లలో పర్యావరణ కాలుష్యం గురించి, ఓజోన్ ను రక్షించుకోవడం గురించి ప్రజలకు అవగాహన చేయడం, సామాజిక చైతన్యం తేవడం కోసం రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ సేవ ద్వారా వినూత్నమైన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ నాథ్ మాట్లాడుతూ సూర్యుడి నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాలు భూమి మీద నివసిస్తున్నటువంటి ప్రాణుల మీద పడకుండా తద్వారా వచ్చేటువంటి ప్రాణాంతక వ్యాధుల నుంచి రక్షణ కల్పించేలా ఓజోన్ సమర్థవంతంగా రక్షణ కల్పిస్తుంది కాబట్టి ఓజోన్ ను కాపాడుకోవాల్సిన బాధ్యత సామాజికంగా ప్రతి పౌరుని మీద ఉందని తెలియజేశారు. అందుకనుగుణంగా మనందరం పర్యావరణం కలుషితం చేయకుండా ఎయిర్ కండిషనర్ లు తక్కువగా వాడి, చెట్లను అత్యధికంగా నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా బాలాజీ కాలనీలోని మహాత్మ జ్యోతిరావు పూలే సర్కిల్, ఎం.ఆర్ పల్లి సర్కిల్, ఎన్టీఆర్ కూడలి దగ్గర రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ సభ్యులు సామాజిక బాధ్యతతో కూడిన పర్యావరణ రక్షణ, నినాదాలతో ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేలా వినూత్న కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమంలో రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ ప్రతినిధి డాక్టర్ మొగ్గిమేకల దేవరాజులు, డాక్టర్ పైడి అంకయ్య, భాషా, బాలాజీ, దాము, బాలాజీ యాదవ్, సాంబి రెడ్డి, వేణు తదితరులు పాల్గొన్నారు.

## పవిత్రాల ఊరేగింపు



శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న పవిత్రోత్స వాల్లో భాగంగా సోమవారం స్వామి అమ్మవార్లతోపాటు పరివార దేవతలకు సమర్పించే పవిత్రాలు, పట్టు వస్త్రాలను ఊరేగింపు నిర్వహించారు. ఆలయంలోని అలంకార మండపం నుంచి పట్టు వస్త్రాలును పూజలకు తరలించారు. ఆలయంలో వాటిని ఊరేగింపుగా భక్తులకు దర్శన మిచ్చారు. ఈ కార్యక్రమాల్లో డెప్యూటీ ఇఒ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, ఆలయ ప్రధాన దీక్షా గురుకుల్ డాక్టర్ స్వామినాధన్, అలంకార గురుకుల్ సూరిగురుకుల్, పారోహితులు అర్ధగిరి స్వామి, తేవారం గురుకుల్ ముత్తుకుమార్‌స్వామి, డెప్యూటీ ఇఒ వెంకటసుబ్బయ్య, ఎసి మల్లికార్జున ప్రసాద్‌లు వెంటరాగా పవిత్రాలను ఊరేగించారు. వీటిని యాగశాలకు తరలించారు. అక్కడ డాక్టర్ స్వామినాధన్ పూజలు నిర్వహించారు. హారతులిచ్చారు. మంగళవారం పవిత్రోత్స వాల ముగింపు జరుగుతుందని ఆలయాధికారులు వివరించారు.

## మిలాద్ ఉన్ నబీ వేడుకల్లో తిరుపతి మేయర్

తిరుపతి కార్పొరేషన్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త



మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు సందర్భంగా మిలాద్ ఉన్న నబి పర్వదినం సోమవారం కృష్ణాపురం ఠాణ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిధిగా తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, అతిథులుగా మత పెద్దలు మసీదు ముత్తువల్లిలో, రాజకీయ నాయకులు, మత గురువులు తిరుపతి ముస్లిం సోదర సోదరీమణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మొహమ్మద్ ప్రవక్త సర్వ మానవులకు శాంతి జరగాలని వారు చెప్పిన విధంగా నడుచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ షఫీ, అహ్మద్ ఖాదరి, ప్రభుత్వ ఖాజీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంజెసి చైర్మన్, కెఎస్ ముత్తుజా, సీనియర్ వైఎస్‌ఆర్‌సిపి మైనారిటీ నాయకులు షేక్ చాంద్ బాషా, షేక్ కపూర్, సయ్యద్ హుజీర్, మాలిక్, షేక్ సలీం, షేక్ మౌలా, 28వ వార్డు కార్పొరేటర్ పొన్నాల చంద్ర, వైఎస్ఆర్‌సిపి సీనియర్ నాయకులు సాకం ప్రభాకర్, తిరుపతి ముస్లిం సోదరులు, సోదరీమణులు, తిరుపతి శాఖ శిశు బృందం పాల్గొన్నారు.

## తలకోన ప్రాజెక్టును పూర్తిచేయండి ఎంపీ సార్



ఎర్రావారిపాలెం, సెప్టెంబరు16 ప్రభాతవార్త

తలకోననీటిని వృదాగా పోనియకుండా ప్రాజెక్టును నిర్మించి పూర్తి చేయండి సార్ అని తలకోన నీటి సాధన కమిటీ అధ్యక్షులు మారెళ్ల శ్రీనివాసులు అన్నారు. సోమవారం ఆయన చిత్తూరులో ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద్‌ను కలిసి ఈమేరకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తలకోన కొండల్లో పడే వర్షపు నీరు వృధాగా పోతోందని యర్రావారిపాలెం, చిన్నగొట్టిగల్లు, రొంపిచెర్ల మండలాల్లోని 764 చెరువులకు సప్లై ఛానల్ తీసి నింపాలని తాను కోరానన్నారు. ఎన్నికలకు మందు యర్రావారిపాలెంలో ప్రచారానికి వచ్చిన ఎమ్మెల్యే పులివర్తినానికి, ఎంపీకి దగ్గుమళ్ల ప్రసాద్‌కు అప్పట్లో వినతి పత్రాలు ఇచ్చామని ఇప్పుడు మళ్లీ గుర్తు చేస్తున్నామని చెప్పారు. ఎంపీ మాట్లాడుతూ మూడు మండలాల్లో తాగునీరు, సాగునీటి సమస్యలేకుండా కృషి చేస్తానని కేంద్ర జలజీవన్ మిషన్ ద్వారా నిదులు తీసుకు వచ్చి పూర్తి చేయడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## కొండమిట్టలో ఆకట్టుకున్న నాగలోక గణపతి

### -శాస్త్రోక్తంగా గణపతి హోమం-నిమజ్జనం

శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త



కొండమిట్టలో ప్రతి ఏడాది యువత ఓ కొత్త రూపు సంతరించుకున్న వినాయకున్ని ఏర్పాటు చేయడం ఆన వాయితీ. గత ఏడాది నెమలి ఈకలతో రూపొందించిన గణపతిని ఏర్పాటుచేసి అందరి మన్ననలు అందుకున్నారు. ఈఏడాది కొత్తగా నాగలోకం సెట్టింగ్ వేసి అభయగణపతిని ప్రతిష్టించి తొమ్మిదిరోజుల పాటు పూజలు నిర్వహించి స్థానికులకు ప్రసాదాలు పంపిణీచేశారు. కాగా సోమవారం నిమజ్జన సందర్భంగా ఉదయం నుంచి అభయగణపతి హోమాలు నిర్వహించారు. ఈపూజలకు స్థానిక మహిళా భక్తులు హాజరయి పూజల్లో పాల్గొన్నారు. సాధారణంగా గణనాధుడు తపస్సు చేసేటపుడు ఆయన తపస్సును భంగం చేయాలన్న ఉద్దేశంలో కొందరు దేవతలు అవిఘ్నాలను సృష్టిస్తారు. అప్పుడు నాగరాజు ఆయనకు అండగా నిలబడి ఆయనకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూసి నాగరాజు తన పడగనీడలో ఆశ్రయిస్తాడు. ఇలాంటి సెట్టింగ్ ఏర్పాటు చేయడం ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. గణనాధునికి వద్ద ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన లడ్డూను స్థానికుడు అచ్చయ్యానాయుడు (కడపరెడ్డి) రూ.19వేలకు దక్కించుకున్నారు. అనంతరం జైబోలో గణేష్ మహారాజ్‌కీ జై అన్న నినాదాలతో ఉన్న బ్యాడ్జీలను తలకు ధరించి ముందు డిజె మ్యూజిక్స్‌తో యువకులు డ్యాన్స్ చేస్తూ నాలుగుమాడావీధుల్లో గణపతిని గ్రామోత్స వం నిర్వహించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు హేమంత్ కుమార్, సుమంత్, వినోద్‌కుమార్, మురళీ, జ్యోతిష్‌కుమార్, రాహుల్, మల్లి, లికిత్, గని, తిలక్, మంజు, అనిల్, సంతోష్, శివ, గోకుల్, రాకేష్, గిరి, జగదీష్, చింటూ, యశ్వంత్‌లు పాల్గొన్నారు.

## హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ, నివారణపై యువతలో అవగాహన

తిరుపతి హెల్త్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త

శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరఫీ విద్యార్థులు తిరుపతి జిల్లా డిపార్ట్మెంట్ ఆఫ్ లెప్రసీ వారు 5కె రన్ మారథాన్ కార్యక్రమంలో భాగంగా హెచ్ఐవి, ఎయిడ్స్ నియంత్రణ, నివారణపై యువతలో అవగాహన పెంపొందించడం కోసం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు డిపార్ట్మెంట్ ఆఫ్ లెప్రసీ వారు తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో స్విమ్స్ కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపి బిపిటి రెండవ సంవత్సరం చదువుతున్న జి. రజిని, తనుజ విద్యార్థినులు పాల్గొని ద్వితీయ, తృతీయ బహుమతులు అందుకున్నట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా. రామ్ తెలిపారు.

# కాణిపాకంలో కోలాహలంగా వసంతోత్సవం



కాణిపాకం, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:

కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్స వాలలో భాగంగా సోమవారం వసంతోత్స వంను కోలాహలంగా జరుపుకున్నారు. నవరాత్రి ఉత్స వాల చివరిరోజు ధ్వజావరోహణం సందర్భంగా ఆలయ పవిత్ర పుష్కరిణిలో త్రిశూలస్నానం ఘనంగా నిర్వహించారు. అలాగే అంకురార్పణ సందర్భంగా మొలకబోసిన నవదాన్యాల మొలకలను పుష్కరిణిలో నిమజ్జనం గావించారు. అనంతరం వసంతోత్స వాన్ని జరుపుకున్నారు. ఈమేరకు స్వామి, అమ్మవార్లకు ఘనంగా గ్రామోత్స వం నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ అధికారులు, సిబ్బంది, అర్చకులు, గ్రామస్థులు, ఉభయదారులు భక్తులు రంగులు చల్లుకుంటూ కోలాహలంగా వసంతోత్స వాన్ని జరుపుకున్నారు. చిన్నా, పెద్దా తేడా లేకుండా ప్రతిఒక్కరూ వసంతోత్స వంలో పాల్గొని రంగులు చల్లుకున్నారు. ఈకార్యక్రమంలో పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్, ఆలయ ఈఓ పట్టెం గురుప్రసాద్, ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి, సూపరెండెంట్‌లు శ్రీధర్‌బాబు, కోదండపాణి, టెంపుల్ ఇన్స్ పెక్టర్‌లు విఘ్నేష్, రవి, స్థానిక సర్పంచ్ శాంతిసాగర్‌రెడ్డి, ఎంపీటీసీ సుధీర్, ఆలయ మాజీ ఛైర్మన్ మణినాయుడు, మాజీ సర్పంచ్ మధుసూధన్‌రావులతో పాటు ఆలయ, ఉత్స వ ఉభయదారులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

## గణనాధునికి వడాయత్తు ఉత్సవం

కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్స వాలో భాగంగా సోమవారం స్వామివారికి వడాయత్తు ఉత్స వం, ఏకాంతసేవ అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. వడాయత్తు ఉత్స వం కార్యక్రమానికి కీ॥శే॥శ్రీగాలి ఉమాపతినాయుడు కాకర్లవారిపల్లె, ఏకాంతసేవకు కీ॥శే॥శ్రీకె.సోమశేఖరరెడ్డి వారి జ్ఞాపకార్థం వారి కుమారులు, కాణిపాకంలు ఉభయదారులుగా వ్యవహరించారు. ఈమేరకు ఉభయదారులు వరుస ఉభయం తీసుకురాగా స్వామివారి మూలవిరాట్‌కు అర్చకస్వాములు శాస్త్రోక్తంగా ప్రత్యేక అభిషేకాలను, పూజలు చేసి ధూపదీప నైవేధ్యాలను సమర్పించారు. ఈసందర్భంగా స్వామివారికి వడలతో మాలవేసి, పెసరు పప్పు పాయసాన్ని నైవేధ్యంగా సమర్పించారు. అనంతరం వీటిని భక్తులకు ప్రసాదంగా పంపిణీ చేశారు. అలాగే రాత్రి స్వామివారికి ఏకాంతసేవను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్, ఆలయ ఈఓ పట్టెం గురుప్రసాద్, ఈఈ వెంకట నారాయణ, ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి, సూపరెండెంట్‌లు శ్రీధర్‌బాబు, కోదండపాణి, టెంపుల్ ఇన్స్ పెక్టర్‌లు విఘ్నేష్, రవి, స్థానిక సర్పంచ్ శాంతిసాగర్‌రెడ్డి, ఎంపీటీసీ సుధీర్, ఆలయ మాజీ ఛైర్మన్ మణినాయుడు, మాజీ సర్పంచ్ మధుసూధన్‌రావులతో పాటు ఆలయ, ఉత్స వ ఉభయదారులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా వేద విద్వత్ సదస్సు



కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్స వాలలో భాగంగా సోమవారం వేద విద్వత్ సదస్సును ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏటా ఆలయంలో ఈసదస్సును నవరాత్రి బ్రహ్మోత్స వాల ముగింపు సందర్భంగా నిర్వహిస్తుంటారు. ఈమేరకు ఆలయ అలంకార మండపంలో ఈసదస్సును నిర్వహించారు. ఈసందర్భంగా రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాల నుండి వచ్చిన 40 మంది వేదపండితులచే నాలుగు వేదాలను పఠనం గావిం చారు. అనంతరం వీరిని ఘనంగా సత్కరించారు. ఈసదస్సు జరిగిన వేదపారాయణంతో కాణిపాకం ఆలయం మారుమ్రోగింది. ఈకార్యక్రమంలో పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్, ఆలయ ఈఓ ఆలయ ఈఓ పట్టెం గురుప్రసాద్, దేవాదాయశాఖ తిరుపతి ఆర్జెసీ ఎన్‌వివిఎస్.మూర్తి, ఆలయ ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి, సూపరెండెంట్‌లు కోదండపాణి, వాసు, వేదపండితులు పాల్గొనా న్నరు.

## అబ్బురపరచిన సాంస్కృతిక కార్యక్రమాలు





బ్రహ్మోత్స వాలలో భాగంగా సోమవారం భక్తుల కాలక్షేపం నిమిత్తం ఏర్పాటు చేసిన వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా అలరించాయి. సోమవారం జరిగిన ధ్వజావరోహణం, వడాయత్తు ఉత్స వం, ఏకాంతసేవ సందర్భంగా ఆలయ ఆస్థాన మండపంలో పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా ఉదయం నుండి రాత్రి వరకు ప్రముఖ కళాకారులచే పలు రకాల సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. ఈమేరకు ధార్మికోపాస్యాసం, హరికథలు, భక్తిగీతాలు, కూచిపూడి, భరతనాట్యం, కోలాటాలు, చెక్కభజనలు, లంబాడి నృత్యాలు వంటి కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమాలు భక్తులను ఎంతో అలరించాయి.

### కాణిపాకంలో నేడు (మంగళవారం)

పగలు : అభిషేకం .. రాత్రి : అధికార నందివాహనం సేవ

ఉభయదారులు : కాణిపాకం వళ్ళువర్ వంశస్థులు.

ఆస్థాన మండపంలో సాంస్కృతిక కార్యక్రమాలు: ఉదయం 10 గంటల అర్ధరాత్రి 2 గంటల వరకు దేవస్థానం, ఉభయదారుల సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ప్రఖ్యాత కళాకారులచే ధార్మికోప న్యాసం, కూచిపూడి, భరతనాట్యం, హరికథలు, భక్తి సంగీతకచ్చేరి, పౌరాణిక నాటక ప్రదర్శనలు, కోలాటాలు, చెక్కభజనలు వంటి సాంస కృతిక ప్రదర్శనలు అలాగే గ్రామోత్స వం ప్రారంభమైనప్పటి నుండి కోలాటాలు. చెక్కభజనలు, లంబాడి నృత్యాలు వంటి సాంస్కృతిక కార్యక్రమాలు.

## నారాయణా! మా చింతలు కానరావా?

### మోకాలు లోతు గుంతలతో ఇబ్బందిపడుతున్న గ్రామస్తులు

శ్రీకాళహస్తిరూరల్, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త



పంచాయతీలను ఐదేళ్ళ పాటు నిర్లక్ష్యం చేసిన పాలకుల తీరుతో వ్యవస్థ నిర్వీర్యమైంది. ఏ గ్రామం చేసిన ఏ మున్నది గర్వకారణం రోడ్లు అన్ని గుంతల మయం. పారిశుద్ధ్యం అధ్వాన్నం, కలుషిత నీరు. రోగాల మయంగా మారిందని జనం తల్లిడిల్లుతు న్నారు. అయితే ఇటీవల పంచాయతీరాజ్‌శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ పంచాయలీలను బలోపేతం చేయటానికి నిధులు మంజూరు చేసారు. శ్రీకాళహస్తి పట్టణానికి కూత వేటు దూరంలో శాసనసభ్యుని స్వగ్రామానికి ఓ ఫర్లాంగు దూరంలో నారాయపురం గ్రామం ఉంది. ఇక్కడ అభివృద్ది పరిస్థితి దయనీయంగా మారింది. ఇక్కడ చినుకు పడితే చిత్తడి అన్నట్లు మారింది. కాలుమోపటానికి రోడ్డు ఎక్కడుందో అంతుపట్టని పరిస్థితి చోటు చేసుకుంది. ఇక పారిశుద్ధ్యం అధ్వాన్నంగా మారింది. మంచినీటి సరఫరాలో కనీసం క్లోరినేషన్ చేసే పరిస్థితి కరువైంది. దాంతో రోజుల తరబడి జనం రోగాలతో మంచం పడుతున్నారు. కానీ అధికారులు కన్నెత్తి చూసే పరిస్థితిలో లేదు. ఇక ఈ గ్రామానికి చెందిన యువత ప్రధాన పట్టణాల్లో ఉంటున్నారు. వినాయక చవితికి తమ స్వగ్రామానికి రావటం రోడ్ల పరిస్థితి చూసి అవాక్కయ్యారు. ప్రభుత్వం మారినా, పాలకులు మారినా పరిపాలన అందించాల్సిన అధికారుల తీరు ఎందుకు మారలేదని యువకులు ప్రశ్నించుకున్నారు. ఇక దళిత కాలనీలో దయనీయ పరిస్థితి చోటు చేసుకుంది. ఇక్కడ గతంలో పంచాయతీ చక్కగా సిమెంటు రోడ్లు నిర్మించింది. కానీ మురుగునీరు పోవటానికి కాలువలు నిర్మించలేదు. దాంతో మురికినీరు రోడ్లుపై పారి నిల్వ ఉండి దోమల ఉత్పత్తి కేంద్రాలుగా మారాయి. దాంతో సీజనల్ వ్యాధులు భయభ్రాంతుల్ని చేస్తున్నాయి. కూలి చేసుకొని పొట్ట పోషించుకునే కూలీలు డాక్టర్లకు వేలకు వేలు ఎక్కడ నుంచి తెచ్చిపెట్టగలరు? ఇప్పటికైనా సచివాలయ సిబ్బంది పాలకులు, అధికారులు గ్రామాల్లో దయనీయంగా ఉన్న పారిశుద్ధ్యం పరిస్థితిపై స్పందించాలి.

## ప్రభుత్వ పథకాలను యువత సద్వినియోగం చేసుకోవాలి



చిత్తూరు, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను యువత సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ముందడుగు వేయాలని చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్‌నాయుడు తండ్రి గురుజాల చెన్నకేశవులునాయుడు అన్నారు. జానకారపల్లిలో మత్స్యసంపద యోజన పథకం కింద మంజూరైన ఓ స్టాల్‌ను సోమ వారం గురజాల చెన్నకేశవులునాయుడు ప్రారంభించారు. ప్రధానమంత్రి మత్స్యయోజన పథకం కింద ఏర్పాటు చేసిన ఈ స్టాల్‌ను మరింత అభివృద్ధి చేసి యువత తన సొంత కాళ్ళపై నిలబడాలన్నారు. ఈ సందర్భంగా స్టాల్ నిర్వాహకులు శైలేష్, సతీష్‌లు గురజాల చెన్నకేశవులు నాయుడును సన్మానించారు.

## వీఆర్ఓల మాయాజాలం.. పేర్లు మారుతున్న భూములు

శ్రీకాళహస్తిరూరల్, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి మండలంలోని ఊరందూరు గ్రామ వీఆర్ఓ మాయాజాలంతో నిరుపేదలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ వీఆర్ఓ ఎంతో చాకచక్యంగా ముందస్తుగా రాజకీయనాయకునికి తప్పుడు సమాచారం అందిస్తూ నిరుపేదలపై కక్ష సాధింపుగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో విష్ణుకెమికల్స్ ఫ్యాక్టరీ వద్ద షెడ్డులు నిర్మించుకున్న వారు మద్యం విక్రయిస్తున్నారని ఇటు పాలకులకు, అటు అధికారులకు సమాచారం అందించి షెడ్డులను తొలగించినట్లు విమర్శలున్నాయి. ఇక ఊరందూరు గ్రామానికి చెందిన రైతుకు సంబంధించిన భూములను ఇతరుల పేర రిజిస్ట్రేషన్ చేసినట్లు బాధితుడు ఫిర్యాదు చేసారు. ఈ మేరకు సోమవారం పి.నటరాజన్ అనే రైతు గ్రామ వీఆర్ఓ చేతివాటాన్ని తనకు జరిగిన అన్యాయాన్ని మీడియాకు తెలిపారు. నటరాజన్‌కు తన తల్లి రాసిచ్చిన ఆస్తిని ఇతరుల పేరుతో రికార్డులు మార్చారని ఆరోపించారు. సర్వేనెంబర్ 337/11ఏ1లో 0.40 సెంట్లు, సర్వే నెంబర్ 290/1లో 0.57 సెంట్లు ఉన్నట్లు వివరించారు. ఈ భూములను తనకు తన తల్లి సరోజనమ్మ అప్పగించినట్లు వివరించారు. తన తల్లి 2023 జూన్ 11న మృతి చెందారన్నారు. ఈ భూములు ఆమె పేరున ఉన్నట్లు వివరించారు. ఈ భూములకు సంబందించి దాన సెటిల్‌మెంట్ రాసిచ్చినట్లు వివరించారు. గ్రామ వీఆర్ఓ సునీత, బిఎన్ కండ్రిగకు చెందిన వీఆర్ఓ ప్రసాద్‌లు కలసి తమ గ్రామంలోని 0.40సెంట్ల భూమిని నాగరాజు పేరుతో రికార్డుల్లో నమోదు చేసి తనకు అన్యాయం చేసారన్నారు. ఈ బదిలీలు 2023 నవంబర్‌లో జరిపారన్నారు. వీరి ఆక్రమాలకు అంతులేదన్నారు.

## రైల్వే కోచింగ్ డిపో మంజూరుపై కృతజ్ఞతలు తెలిపిన నారా యువశక్తి



పాకాల, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త

పాకాల మండలం స్థానిక రైల్వే జంక్షన్‌లో రైల్వే కోచింగ్ డిపో కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన కథనం వార్త పేపర్‌లో సోమవారం ప్రచురితమైంది. ఎన్‌డిఏ ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తమ విజన్‌లో భాగమైన ఈ రైల్వే ప్రాజెక్ట్ చిత్తూరు ఎంపి దగ్గుమల్ల ప్రసాద రావు ప్రత్యేక చొరవతో రైల్వే మినిస్టర్ అశ్విని వైష్ణవ్ ఆదేశాల మేరకు స్థానిక శాసన సభ్యులు పులివర్తి నాని క్షేత్రస్థాయి సహకారంతో రైల్వే బోర్డు సహకారంతో ఈ మేరకు పాకాలలో ఏర్పాటు చేయబోయే నూతన రైల్వే డిపో టెర్మినల్ యాడ్, స్టాఫ్ క్వార్టర్స్ మంజూరు చేసినందుకు, గుంతకుల్ డీఆర్ఎంకు ఈ కార్యక్రమానికి సహకరించిన క్షేత్రస్థాయి సిబ్బందికి ఈ అభివృద్ధికి సహకరించిన అన్ని శాఖ అధిపతులకు మా ప్రతిపాదనలకు స్పందించినందుకు రెండు జిల్లాల తరపున ఏపీ నారా యువశక్తి ప్రెసిడెంట్ మచ్చ దొరసాని నాయుడు, సుబ్రమణ్యం నాయుడు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# వెంకటగిరి మున్సిపాలిటిలో లోపించిన పారిశుద్ధ్యం

వెంకటగిరిరూరల్, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త

వెంకటగిరి మున్సి పాలిటి లోని సుమారు సగం వార్డుల్లో పూర్తి స్థాయిలో పారిశుద్ధ్యం లోపించడంతో తాగునీరు కలుషితం అయి తరచు ఆతిసార, అంటువ్యాదు, ఇతర వ్యాదులకు గురై తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వెంకటగిరి మున్సి పాలిటిలో పారిశుద్ధ్యం పై అధికారులు శ్రద్ద తీసుకోక పోవడంతోటు పారిశుద్య కార్మికులు పై పర్యవేక్షణ లోపం తోపాటు గత కొన్ని నెలలుగా మున్సి పాటిలో పూర్తి స్థాయిలో పారిశుద్ధ్యం లోపించిందనే విమర్శలు అధికంగా వినిపిస్తున్నాయి. అదేవిదంగా వెంకటగిరి మున్సి పాలిటిలో కొన్ని శాఖల అధికారులు తమ ఇష్టానుసారంగా విదులు నిర్వహించడం తోపాటు పట్టణ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలం అయినట్లు స్దానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మున్సి పాలిటిలో ఉపాద్యాయ నగర్, ఎన్‌టిఆర్ కాలనీ, బొప్పాపురం బిసి కాలనీ, గాజులువీది, తోలుమిట్ట, కాంపాళెం, దర్మపురం, తదితర ప్రాంతలల్లో పూర్తి స్థాయిలో పారిశుద్ధ్యం లోపించి ప్రజలు తీవ్ర ఆవస్దలు పడుతున్నట్లు వాపోతున్నారు. అంతే కాకుండా త్రాగునీటి కుళాయిలు ఉండే చోట డ్రైనేజి నీరు వదలడంతో కుళాయి నీరులో మురికి నీరు కలవడంలో తాగునీరు కలుషితం అయినట్లు స్దానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంకటగిరి మున్సి పాలిటి అయిన త్రాగు నీటి సమస్య తీరక పోవడంతో దారుణం అని మహిళలు వాపోతున్నారు. అంతే కాకుండా డ్రైనేజి కాలువ ఆనుకోని కూళాయిలు ఏర్పాటు చేయడంతో త్రాగు నీరు కలుషితనీరుగా మారుతుంది. దీంతో కాలనీ లో పలువురు అనారోగ్యానికి గురి అవుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన సంబందిత ఉన్నతాదికారులు చోరవ తీసుకొని కుళాయల వద్ద మురికి నీరు వదిలే వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని త్రాగునీటి సమస్య పరిష్కరించాలని స్దానికులు కోరతున్నారు.





చెత్తా చెదారంతో పేరుకోని పోయిన డ్రైనేజి , నివాసాల మద్య పందులు స్త్వైర్వవిహారం

## కూటమి పాలనలో

## తిరుమలను ప్రక్షాళన చేయడం ఖాయం: జనసేన పార్టీ

తిరుపతి హెల్త్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త




ప్రపంచ ప్రసిద్ధిగాంచిన తిరుమల శ్రీవారి సన్నిధిలో 1993 వరకు హాకర్స్ లైసెన్సులతో చేసుకునే వ్యాపారాలు ఒకవైతే, దాని తర్వాత నుండి తట్టలు, షాపులతో మొత్తం అవినీతిమయమైందని ముఖ్యంగా వైసిపి పాలనలో వందల్లో ఉన్న తట్టలు, షాపులు వేలు సంఖ్యలోకి చేరుకున్నాయని, లైసెన్సులు అనుమతులు సక్రమంగా లేని వారిని ఈ కూటమి ప్రభుత్వంలో టిటిడి విజిలెన్స్ అధికారులుచే చర్యలు తీసుకుని వారిని తొలగించి ప్రక్షళన చేస్తారని జనసేన పార్టీ నేత కిరణ్ రాయల్ హెచ్చరించారు. తిరుపతి ప్రెస్ క్లబ్‌లో సోమవారం మీడియా ముందు జనసేన పార్టీ నాయకులతో కలిసి కిరణ్ మాట్లాడుతూ తిరుమలలో నేటికి వైసిపికి సంబంధించిన వారే తట్టలు, షాపుల ద్వారా వ్యాపారాలు చేసుకుంటున్నారని ఆరోపించారు. కూటమికి సంబంధించిన ఎవ్వరు ఈ వ్యాపారాలు చేసుకోవడం లేదని స్పష్టం చేశారు. ఎవరో తమపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. తమ జనసేనాని తిరుమలలో అవినీతిని పూర్తిగా రూపుమాపాలని కంకణం కట్టుకున్నారని తెలియజేశారు. తిరుమల పవిత్రతను కాపాడేందుకే జనసేన ఈ నిర్ణయం తీసుకున్నారని రాష్ట్ర ఉప సిఎం పవన్ కళ్యాణ్‌ను కొనియాడారు.